# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**
**- మున్సిపాలిటీ పరిధిలో రోడ్‌షో**



పసుమాములలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 24: మున్సిపాలిటీలోని ప్రతి ఊరిని రూ.కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి కళానగర్, పసుమాముల, కుంట్లూరు, తట్టిఅన్నారం తదితర ప్రాంతాల్లో ఆయన రోడ్‌షోలు చేశారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల కిషన్‌రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వార్డులోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. గతంలో మున్సిపాలిటీలో పర్యటనకు వస్తే ఖాళీ బిందెలతో నిరసనలు, ధర్నాలు ఎదురుపడేవని, కానీ, ప్రతి ఇంటికి నల్లా నీటితో సీఎం కేసీఆర్ అందరి కష్టాలు తీర్చారని చెప్పారు. కళానగర్‌లో ఫంక్షన్‌హాల్, ఆలయాల నిర్మాణం చేసుకుందామని పేర్కొన్నారు.

**మరోసారి కారు గుర్తుకు ఓటేయండి..**

బీఆర్ఎస్‌కు సీఎం అభ్యర్థి కేసీఆర్ ఒక్కరేనని, కానీ కాంగ్రెస్‌కు 12 మంది ఉన్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేయాలని, మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్లెం ప్రభాకర్ రెడ్డి, ఈదమ్మల బలరాం, దండెం రాంరెడ్డి, గౌని భాస్కర్‌గౌడ్, గోవర్ధనం ప్రవీణ్‌కుమార్, పాడి జంగయ్య, కౌన్సిలర్లు హరిశంకర్, పరశురాంనాయక్, నాయకులు జోర్క రాము, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు. మరోవైపు, కుంట్లూరు జయప్రకాశ్‌నగర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ రోడ్‌షో నిర్వహించారు. మరోసారి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



**మున్సిపాలిటీలో కారు ప్రచార జోరు**

తుర్కయాంజాల్ : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా దూసుకుపోతుంది. బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారానికి మున్సిపాలిటీ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇంజాపూర్, మునగనూర్, తొర్రూర్, కొహెడ, బ్రహ్మణపల్లి, ఉమర్‌ఖాన్‌గూడ, రాగన్నగూడ, తుర్కయాంజాల్, కమ్మగూడ, మన్నెగూడల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పట్నంలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 9వ వార్డులో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మమతా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోపి, మహేశ్, తిరుమలేశ్ తదితరులున్నారు.



మంథన్‌గౌరెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

## మంచిరెడ్డి గెలుపు ఖాయం

యాచారం, నవంబర్ 24 : కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపును ఆపలేరని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని మంథన్‌గౌరెల్లి గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు యాదయ్య, కిషన్, రాజేందర్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 24: మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మున్సిపాలిటీ కాంగ్రెస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిల్లి అభినందన్‌యాదవ్ తన అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం రాత్రి గులాబీ కండువాలు కప్పుకొన్నారు. పార్టీలో చేరిన యువకులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నవారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంచర్ల సత్యనారాయణరెడ్డి, చెరుకూరి జగన్, పిల్లి నగేశ్‌యాదవ్, బాలకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు**

ఇబ్రహీంపట్నం, నవంబర్24: మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని దండుమైలారం గ్రామంలో ముస్లింలతో ఆయన శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమం కోసం రంజాన్ పర్వదినానికి నూతన వస్త్రాలు, ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ మల్లీశ్వరి, బీఆర్ఎస్ నాయకులు ధన్‌రాజ్ పాల్గొన్నారు.



## మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 24 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీ గ్యార బాలలింగస్వామి, ఉపసర్పంచ్ వేముల చంద్రశేఖర్ శుక్రవారం ఈవీఎం నమూనాతో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, పరమేశ్, నర్సింగరావు, వేముల రమేశ్, శివకుమార్, బస్వరాజ్, తిరుమల, కార్యకర్తలు ఉన్నారు.



గౌరెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

## పోస్టల్ బ్యాలెట్‌పై ఏపీవో, పీవోలకు శిక్షణ


ఇబ్రహీంపట్నం, నవంబర్ 24: ఎన్నిల్లో విధులు నిర్వహించే పీవోలు, ఏపీవోలకు పోస్టల్ బ్యాలెట్‌పై ఈ నెల 25 నుంచి 27 వరకు శ్రీ ఇందు కళాశాలలో శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఓటు వేయాలని అన్నారు. పోలీస్ అధికారులు 26న, ఇతరులు 25 నుంచి 27 వరకు ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయాలని సూచించారు.

## తెలంగాణ చూపు బీఆర్ఎస్ వైపు

కొత్తూరు, నవంబర్ 24: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని 8వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తున్నదని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుల యాదయ్య, కటిక రాజు, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, హేక్ మహమూద్, ఎస్కే ఖాజా, శ్రవణ్, శ్రవణ్‌యాదవ్, రాము యాదవ్ పాల్గొన్నారు.

**మండలంలో...**

కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ తండాలో సర్పంచ్ రవినాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తండాలో ఇంటింటికీ తిరిగి కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరారు. తండాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎన్నో నిధులు ఇస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్‌నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కేతావత్ రవినాయక్, రమావత్ శంకర్‌నాయక్, మోహన్‌నాయక్, నరేశ్, సాయికుమార్, చందు, శ్రీను, మహేందర్, భాస్కర్, రాము, విష్ణు, మోహన్ పాల్గొన్నారు.



మల్లాపూర్ తండాలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం

## విస్తృతంగా కొనసాగుతున్న ప్రచారాలు

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 24 : షాద్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు మున్సిపాలిటీలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో కౌన్సిలర్ బచ్చలి నర్సింహ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే గోస తప్పదదన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.